కంచి పరమాచార్య

శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీస్వామి

**అమృతవాణి**

**8**

# అద్వైత సాధన

అనువక్త

దేవరకొండ శేషగిరిరావు

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | భిన్న దర్శనాల సారాంశం | 15 |
| 2. | అద్వైతం -పై వాటి కంటె భిన్నం | 17 |
| 3. | తేలికగా కన్పిస్తుంది, కానీ కష్టం | 19 |
| 4. | భగవదనుగ్రహం వల్ల మోక్షం | 21 |
| 5. | ప్రయత్నానికి శ్రీకారం చుట్టవలసిందే కాలానికి వేచియుండవలసిందే | 25 |
| 6. | ఆచార్యులు చెప్పిన సాధనచతుష్టయం | 27 |
| 7. | జ్ఞాన, కర్మ, భక్తుల గురించి పీఠిక | 29 |
| 8. | శ్రద్ధ తప్పనిసరి | 30 |
| 9. | ఆత్మసాధనకు అర్హత | 33 |
| 10. | సాధనశిఖరం చేరుకోవడం సన్న్యాసికే! | 36 |
| 11. | సన్న్యాసులకు తగిన దానిని ఇతరులకు చెప్పనేల? | 40 |
| 12. | ఇద్దరికీ రెండు మార్గాలు | 41 |
| 13. | అందరికీ చెప్పడానికి కారణం | 44 |
| 14. | భక్తియోగం గురించి | 46 |
| 15. | అద్వైత జ్ఞానం ప్రతివ్యక్తీ కోరదగిందే! | 47 |
| 16. | నిత్యానిత్య వస్తు వివేకం | 50 |
| 17. | వైరాగ్యం | 56 |
| 18. | శమాదిషట్కసంపత్తి | 66 |
| 19. | శమదమాలు | 67 |
| 20. | ఉపరతి | 78 |
| 21. | తితిక్ష = ఓర్పు | 81 |
| 22. | శ్రద్ధ | 87 |

| | | |
|---|---|---|
| 23. | సమాధానం | 96 |
| 24. | ఉపనిషత్ బోధను స్వీకరించుటకు ఎవరు అర్హులు? | 103 |
| 25. | సమాధానంలో కాఠిన్యం | 105 |
| 26. | పరమాత్మకు, జీవాత్మకు  సంబంధించిన షట్కములు | 107 |
| 27. | ముముక్షుత్వం – శంకరుల నిర్వచనం | 108 |
| 28. | చివరిదశను ముక్తి యనడంలో ఔచిత్యం | 110 |
| 29. | ముముక్షువు – శంకరుల నిర్వచనం | 112 |
| 30. | ముముక్షువు – ప్రాథమిక మాధ్యమిక దశలు | 116 |
| 31. | గురుకటాక్షం | 117 |
| 32. | ముముక్షువు గురించి ప్రాచీన శాస్త్రాలు, శంకరులు చెప్పింది | 118 |
| 33. | ఆధ్యాత్మిక కవచానికి నాల్గు అంగాలు | 123 |
| 34. | మూడవ దశలో మూడు | 124 |
| 35. | జ్ఞాన మార్గంలో భక్తి స్థానం | 125 |
| 36. | ఇక భక్తి అంటే ఏమిటి? | 127 |
| 37. | ప్రేమ అంటే ఏమిటి? | 128 |
| 38. | అంతఃకరణం – హృదయం | 129 |
| 39. | అహంకారం – ప్రేమ | 132 |
| 40. | ఆత్మ సాధకునకు ప్రేమ ఉద్దేశమేమిటి? | 134 |
| 41. | నిర్గుణ భక్తి – సగుణ భక్తి | 136 |
| 42. | జీవాన్నిచ్చే చల్లటి ప్రేమ | 138 |
| 43. | అహంకారపు దురహంకారాన్ని తొలగించటం | 140 |
| 44. | సాధనలో రెండు దశలలో అహంకారం | 141 |
| 45. | భక్తి – హృదయం | 144 |
| 46. | హృదయ నాడులు – జ్ఞాని విశ్రాంతి | 147 |
| 47. | ఉత్తరాయణంలో మరణం మాటేమిటి? | 154 |
| 48. | కర్మయోగం – రెండు భిన్నఫలాలు | 155 |

| | | |
|---|---|---|
| 49. | శిరస్సు వరకూ వ్యాపించిన నాడి – అపోహలు | 157 |
| 50. | భక్తి మార్గంలోని భక్తి కంటె అద్వైత భక్తి మిన్న | 162 |
| 51. | జీవంతో తొణికిసలాడేది ఆత్మ | 166 |
| 52. | జ్ఞానంలోని భక్తికి వేద ప్రామాణ్యం | 171 |
| 53. | సూత్రభాష్యంలో కూడా | 172 |
| 54. | జ్ఞానమే భక్తి – కృష్ణుడు | 174 |
| 55. | మూడవ దశ | 177 |
| 56. | సన్న్యాసం | 178 |
| 57. | విష్ణుసహస్రనామాలలోని వరుస | 184 |
| 58. | శ్రవణమేతత్ – వేదానుశాసనం | 186 |
| 59. | శ్రవణం – శుశ్రూష | 187 |
| 60. | సద్గురువు లభిస్తాడా? | 190 |
| 61. | ఒకే లక్ష్యంపై చేర్చటం | 191 |
| 62. | శ్రవణాదులు – వాటి లక్షణాలు | 193 |
| 63. | సిద్ధికి ముందున్న దశ | 195 |
| 64. | మననం బుద్ధిని, నిదిధ్యాసనం మానసిక భావనను మీరునట్లు చేయటం | 196 |
| 65. | రెండు దురభిప్రాయాలను తరమటం | 198 |
| 66. | మనన నిది ధ్యాసల ఉత్కృష్టత | 200 |
| 67. | భ్రమర కీట న్యాయం | 202 |
| 68. | ఇప్పుడు వెంటనే చేయవలసినది ఏది? | 207 |

# 1. భిన్న దర్శనాల సారాంశం

మతం ఏమని బోధిస్తుంది? ఈ సృష్టి అంతటికీ ఒక మూల కారణం ఉంది. దానినే పరమాత్మయని అంటారు. మన మందరమూ పరిమితమైన జీవులం. అపరిమితుడు పరమాత్మ. జీవుడు పరమాత్మను చేరుకొనుటయే అంతిమ లక్ష్యం. జనన మరణ ప్రవాహంలో చిక్కుకున్న జీవులు నానాయాతనలు పడటానికి వారు చేసికొన్న కర్మలే కారణం, ఈ దుఃఖ అశాంతులు పోయి శాశ్వతానందమును పొందుటయే జీవుని గమ్యం. ఎప్పుడైతే భగవత్ సన్నిధి ప్రాప్తించిందో అప్పుడే జీవునకు బంధ విమోచనం లేదా మోక్షం. ఆ దివ్యానుభూతిని పొందినవాడు తిరిగి జన్మించడు.

పరమాత్మను చేరుకొనుటకు తగిన ఉపాయాలను అందిస్తుంది మతం. ఆ పరమాత్మను పెక్కు పేర్లతో భిన్న భిన్న దర్శనాలు పిలిచాయి. అతడు శివుడని కొందరు, విష్ణువని కొందరు, శక్తి యని మరికొందరూ పిలుస్తారు.

శివభక్తులు శివుడుండే కైలాసానికి వెడతారని అనగా, వైకుంఠలోకమే పరమలోకమని వైష్ణవులంటారు. శక్తిని ఆరాధించేవారు శ్రీపురానికి వెడతామని భావిస్తారు. గణేశుడుండే ఆనంద భువనాన్ని చేరుకోవడమే తమ లక్ష్యమని గాణాపత్యులు భావిస్తారు. కాదు, కాదు, కుమారస్వామి యుండే స్కందగిరి అన్నింటికంటే ఉన్నత స్థానమని సుబ్రహ్మణ్యోపాసకులు తలుస్తారు. రామ భక్తులకు ప్రీతి పాత్రమైనది సాకేతం. రామ లక్ష్మణులు వైకుంఠానికి వెళ్లరని అక్కడికే వెడతారని వారి నమ్మకం. కృష్ణునకు ప్రీతికరం గోలోకమని అదే పరమపదమని కృష్ణ భక్తుల సిద్ధాంతం. అందరూ పరమపదాన్ని చేరుకోవాలనే ఆకాంక్షతోనే ఉంటారు. వారి వారి దృష్టిలో ఆయాలోకాలు పరమానందధామాలు.

ఇక జీవునకు, పరమాత్మకూ ఉన్న సంబంధమేమిటి? ఇందులోనూ అభిప్రాయ భేదాలున్నాయి. ఒక సిద్ధాంతం ఏమంటుదంటే పరమాత్మకంటే జీవాత్మ భిన్నుదని

అంటుంది. ఆ పరమాత్మను భక్తితో కొలవడమే లక్ష్యమని చెబుతుంది. దీనినే ద్వైతమని అంటారు. మరొకరు పరమాత్మ కంటె జీవుడు భిన్నుడైనా, పరమాత్మ, అంతర్యామిగా చరాచరవస్తు ప్రపంచంలో ఉన్నాడని, అట్టి భావనతో భజించాలని చెబుతుంది. ఇదే విశిష్టాద్వైతం. ఇక మరి కొందరేమంటారంటే – సూర్యుడుదయించగా నక్షత్రాలు కనుమరు గౌతున్నాయి. కాని అవి ఉన్నాయి. కంటికి మాత్రం కనబడడం లేదు. అట్లే మోక్షంలో జీవుడు తన వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా అతనిలో ఐక్యమౌతాడని అంటారు. వీరిది శైవ సిద్ధాంతం. ఇంకా అనేక దర్శనాలున్నాయి.

> *'అన్ని మతాలూ ఒకటే అని గుర్తించటమే హిందూమతం గొప్పతనం. మతాలు పరస్పర విరుద్ధం కావు. సనాతన ధర్మానికి చెందిన అంశలు మాత్రమే. ఇది ఏదో సిద్ధాంతమో, ఎవరి ఊహో కాదు. ఆత్మదర్శనం చేసిన మన మహర్షులు చాటిన సత్యం.'* – పరమాచార్య